## ప్రచారంలో ఫస్ట్ సుందర్ రాజ్ యాదవ్ బెస్ట్



వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ శనివారం కొత్తగూడెం, సూర్యాపేట, భద్రాచలం జిల్లాలో ఆయన పర్యటించి ఉపాధ్యాయులతో మిలాఖత్ అయ్యారు. దీంతో ప్రచారంలో ఫస్ట్.. సుందర్ రాజ్ యాదవ్ బెస్ట్ అంటూ అందరూ అభినందించారు.

– వరంగల్ వాయిస్, కొత్తగూడెం


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 139

పేజీలు : 08 | వెల: రూ.5/-

శనివారం

ఫిబ్రవరి 22, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

## 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి సీతక్క
- మహిళా, శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర





8లో..

## పెద్దల సభకు విద్యావంతుడు నరేందర్ రెడ్డి

మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలో కొండా సురేఖ ప్రచారం



2లో..

## నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్య శారద
- పీఎం శ్రీ పథకంపై సమీక్ష



8లో..

## ప్రశ్నించే గొంతుకనే గెలిపించండి

- ఎంపీ డీకే అరుణ
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం



# కడియం పొలంబాట

వివరాలు 2లో..



- క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన
- సాగునీటి అవసరాలపై ఆరా
- మల్లన్నగండిలో నీటి నిలువను పరిశీలించిన ఎమ్మెల్యే
- రిజర్వాయర్ వద్దే రైతులతో ముఖాముఖి
- రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తానంటూ శ్రీహరి హామీ

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి పొలంబాట పట్టారు. చిల్పూర్ మండలంలోని పంట పొలాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కాలి నడకన పొలాల వద్దకు వెళ్లి సాగు నీటి అవసరాలపై ఆరా తీశారు. రైతులతో కలియ తిరుగుతూ వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. పంట పొలాలకు అందుతున్న నీటి లభ్యతపై వాకబు చేశారు. కర్షకులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ అంటూ సూచించారు. వారు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. అక్కడి నుంచి మల్లన్నగండి రిజర్వాయర్ చేరుకొని నీటి నిలువను పరిశీలించారు. ఖరీఫ్ కు ఢోకాలేదంటూ పేర్కొన్నారు. అక్కడే స్థానిక రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాలకు నీరు అందించే బాధ్యత తనదంటూ హామీ ఇచ్చారు. దీంతో ఆనందంలో మునిగితేలిన రైతన్నలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

-వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్

# కడియం పొలంబాట

- క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన
- సాగునీటి అవసరాలపై ఆరా
- మల్లన్నగండిలో నీటి నిలువను పరిశీలించిన ఎమ్మెల్యే
- రిజర్వాయర్ వద్దే రైతులతో ముఖాముఖి
- రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తానంటూ శ్రీహరి హామీ

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పొలం బాట పట్టారు. చిల్పూర్ మండల పరిధిలోని ఫతేపూర్, గార్లగడ్డ తండాల్లో కలియ తిరుగుతూ రైతుల కష్ట, సుఖాలను అడిగి తెలుసుకున్నారు. పంట పొలాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొలాల వద్దకు వెళ్లి పంట ఏవిధంగా ఉంది.. సాగు నీరు అందుతుందా అనే విషయాలపై ఆరా తీశారు. రైతులు పండించే ప్రతీ ఎకరానికి 100శాతం సాగు నీరు అందించే బాధ్యత తనదంటూ కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు.

### రైతులతో ముఖాముఖీ..

అనంతరం మల్లన్నగండి రిజర్వాయర్ వద్దకు వెళ్లి రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ ను పరిశీలించారు. నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి వచ్చే 15రోజులు రిజర్వాయర్ లోకి నీటి పంపింగ్ కొనసాగించాలంటూ ఆదేశించారు. రిజర్వాయర్ వద్దే స్థానిక రైతులతో ముఖాముఖి నిర్వహించారు. దీంతో సాగు నీటి సమస్యలను రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంట పూర్తి అయ్యేవరకు 100శాతం నీటిని అందిస్తానంటూ కడియం హామీ ఇచ్చారు.





### భూ సేకరణ పూర్తి..

మల్లన్న గండి ఎడమ కాలువ నిర్మాణానికి సర్వే పూర్తి కావడంతోపాటు భూ సేకరణ కూడా జరిగిందని కడియం శ్రీహరి పేర్కొన్నారు. త్వరలోనే ఎడమ కాలువ నిర్మాణం పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని వెల్లడించారు. వారం రోజులలో నీటి పారుదల శాఖ అధికారులు, ఆర్డీఓ, ఇతర అధికారులతో ఇక్కడే సమీక్షా నిర్వహిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. సాగు నీరు విషయంలో అధికారులతో సంబంధం లేదన్నారు. ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత తనదే అన్నారు. సాంకేతిక సమస్యలతో నెల రోజుల పాటు మోటార్లు నడవక పోవడంతో రిజర్వాయర్లలో నీటి నిలువలు పడిపోయాయని గుర్తు చేశారు. మళ్ళీ వారం రోజుల నుంచి మోటార్లు నడుస్తున్నందును సాగుకోసం కావాల్సినంత నీరు లభిస్తుందన్నారు. ఏదీ ఏమైనా రైతుల పంటలకు నష్టం కలగకుండా నీటిని అందిస్తానని అది తన బాధ్యత అని హామీ ఇచ్చారు.

### 45 రోజులూ నీటి పంపింగ్..

రానున్న 45 రోజులు ఎట్టి పరిస్థితుల్లో నీటి పంపింగ్ ఆగడానికి విలులేదని నీటి పారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే బోడబండ తండాకు ఆరు నెలల్లో సాగు నీరు అందిస్తానని తండా రైతులకు హామీ ఇచ్చారు. వచ్చే వర్షాకాలంలోపు పైపు లైన్ సామర్థ్యం పెంచి చెరువు నింపి రెండు పంటలకు సాగు నీరు అందే విధంగా చూస్తానని వెల్లడించారు. ఎమ్మెల్యే స్వయంగా వచ్చి తమ సమస్యలు తెలుసుకొని పంట పొలాలకు సాగు నీరు అందించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ

- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మంత్రి సీతక్క
- మహిళా, శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** మహిళా, శిశు సంక్షేమ శాఖలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు శనివారం సంబంధిత ఫైల్ పై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 14,236 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఇందులో 6,399 అంగన్వాడీ టీచర్లు, 7,837 హెల్పర్ పోస్టులున్నాయి. వీటిని ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోనే భర్తీ చేయనున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులు బర్తీ చేయడం తొలి సారి.

### మిషన్ భగీరథపై సమీక్ష..

సచివాలయంలో మిషన్ భగీరథపై పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖల మంత్రి సీతక్క శనివారం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు మిషన్ భగీరథ నీటి సరఫరా వివరాలను స్థానికి అధికారులు మంత్రికి నివేదించారు. ఇప్పటి వరకు ఎక్కడా తాగునీటి సమస్య లేదని తెలిపారు. ఏదేని గ్రామంలో సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నందున, ఈ వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి వెల్లడించారు.







# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ సత్య శారద
- పీఎం శ్రీ పథకంపై సమీక్ష

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మితో కలిసి పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మొదటి విడుతలో 10 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2,74,15,000 నిధులతో పాఠశాలల్లో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు, పాఠశాలలో పచ్చదనం, వర్మి కంపోస్ట్, కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛతనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, వైజ్ఞానిక క్షేత్రస్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికబద్ధంగా వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రెండో విడతలో పీఎం శ్రీ పథకం కింద ఆరు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన రూ.20,25,500 నిధులతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు, పాఠశాలల్లో స్వచ్ఛ పచ్చదనం పెంపొందించుట, హెర్బల్ గార్డెన్ల ఏర్పాటు, డిప్ ఇరిగేషన్ సిస్టం, వర్మీ కంపోస్ట్, ఇంకుడు గుంటలు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛదనం కార్యక్రమం, నిపుణుతో చర్చలు, విద్యార్థులకు క్షేత్రస్థాయి వైజ్ఞానిక సందర్శన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల ప్రజావాణి..

దివ్యాంగులు, వయోవృద్ధులకోసం శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వెల్లడించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి దివ్యాంగులు, వయోవృద్ధుల నుంచి వినతులు స్వీకరించి సంభందిత అధికారులకు అందజేశారు. మానవతా దృక్పథంతో త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణిలో 13 దరకాస్తులు రాగా వాటిలో ఏడు డీఎస్సీ డీఈఓకు సంబందించినవి, ఐదు జిల్లా సంక్షేమ శాఖ, ఒకటి జిల్లా పరిషత్ కు సంబంధించినదిగా అధికారులుపేర్కొన్నారు. ఈ గ్రీవెన్స్ లో డీఆర్డీఓ కౌసల్యాదేవి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# మనువాదుల చెర నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

- దేశ వ్యాప్తంగా దళితులపై దాడులను అరికట్టాలి
- డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్




**వరంగల్ వాయిస్, దామెర :** ప్రపంచ దేశాలు మెచ్చిన మన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుంచి రక్షించుకోవాలని, దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని, దళితులు, గిజనులు, అది వాసుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకువచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి నిందితులపై కఠిన శిక్షలు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం దామెర మండల కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) మండల స్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చుంచు రాజేందర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, అవకాశాలను భిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డీబీఎఫ్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు. దళితులు మంచి దుస్తులు తోడుక్కున్న, తినే తిండి మీదా ఆంక్షలు పెడుతూ,అంబేద్కర్ రింగ్ టోన్ పెట్టుకున్న, పెండ్లిచేసుకోని గుర్రపు బండిపై ఉరేగిన దాడులు చేస్తూ, దళిత విద్యార్థులు బుల్లేట్ బండి నడిపిన చేతులు నరుకుతున్న సమాజంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. పాలు తాగే పసి పాపనుండి పండు ముసలి వరకు వదలకుండా హత్యాచారాలు జరుగుతున్న తీరు దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్, జిల్లా కార్యదర్శి మేకల అనిత, సీనియర్ అంబేద్కర్ వాది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండు విజేందర్, డీబీఎఫ్ నాయకులు బౌతు రాధ, అనిత, మానస, విజయ, సారయ్య, సాంబయ్య, కట్టయ్య, అనిల్, భిక్షపతి, కొమ్మాలు ఎనిమిది గ్రామాల డీబీఎఫ్ కార్యకర్తలకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు.

### డీబీఎఫ్ దామెర మండల కమిటీ ఎన్నిక..

మండల స్థాయి కార్యకర్తల సదస్సులో నూతనంగా మండల కమీటీ ని ఎన్నుకున్నట్లు డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా బాగాది కుమారస్వామి (ముస్త్యాలపల్లి), ప్రధాన కార్యదర్శిగా గోవిందు అనిత (పులుకుర్తి), ఉపాధ్యక్షులుగా గరిగే గౌతమ్, చిలువేరు అనిల్, కార్యదర్శులుగా జన్ను కుమారస్వామి(ఊరుగొండ), జి.విజయలను ఎన్నుకున్నారని కమిటీ సభ్యులుగా శాతరాసి భిక్షపతి, మానస, పుష్పలత, బి.రవి తదితరులను ఎన్నుకున్నారన్నారు.

# కిడో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని గోపాలపూర్ కల్లు మండువా సర్కిల్ నందుగల కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీ స్కూల్ లో జరిగిన కిడో సైన్స్ ఎగ్జిబిషన్-2025ను శనివారం వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కె.ఆర్ దిలీప్ కుమార్ కర్పన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పిల్లలతో ముచ్చటించి వారి ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీ చిన్ననాటి నుంచే పరిజ్ఞానం పెరిగేలా ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ ఉపయోగపడతాయన్నారు. అలాగే పిల్లల ప్రాజెక్టుల గురించి తెలుసుకొని వారికి మార్కులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణి తాబేటి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎల్కేజీ ఆర్యన్, యు విన్, వేదాంశ, బిహాన్ష్ రెడ్డి, యూకేజీ నుంచి బి.అద్విక్, డి.అద్వి,క్ గ్రేడ్ వన్ నుంచి శ్రీ లీనా, ద్వైపాయిని నర్సరీ నుంచి కియారా జెనీఫర్ , రివాన్ష్ పటేల్, హిరియన్, శ్రీ సిద్ధులు ప్రాజెక్టులు హైలైట్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పల్లకొండ సతీష్, రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్ గౌడ్ ఐలి, సెయింట్ థామస్ స్కూల్ ప్రిన్సిపల్ మనోహర్,జేసీఐ సెక్రెటరీ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సీ విద్యార్థులకు అవగాహన



**వరంగల్ వాయిస్, నడికూడ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సీ విద్యార్థులందరికీ వందశాతం ఉత్తీర్ణత సాధన, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. మండల విద్యాశాఖాధికారి కున్సోతు హన్మంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆర్డీవో నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులతో ఉత్తీర్ణత శాతం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. మరో అతిథి దామెర ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసంపై సమగ్రంగా చర్చించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ నేటి నుంచి పరీక్షలు అయ్యేంత వరకు టీవీపీలు, వాట్సాప్‌లకు దూరంగా ఉండాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో విషయ నిపుణులుగా ఉపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్, పల్లె శ్రీనివాస్, కె.సురేష్, ప్రణీత, కె.శ్రీనివాస్, సాంబరాజు, పి.జయ, వ్యక్తిత్వ వికాసంపై ఎల్.శివచేతన్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల వారీగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 80మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# చీమలపాటి రాధాబాయికి మంత్రి సీతక్క నివాళి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) చిమలపాటి మహేందర్ జీ తల్లి రాదాభాయి ఇటీవల స్వర్గస్తులు కాగా వారి కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని పరకాల ఎస్సై శివ కృష్ణ అన్నారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి టాలెంట్ పరీక్ష శనివారం పట్టణ కేంద్రంలోని శారద లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్ డీజీ, బాలాజీ స్కూళ్లలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎస్ఐ శివకృష్ణ హాజరై పరీక్ష పేపర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మన ఊరికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. అలాగే సమాజ సేవలో కూడా ముందుండాలన్నారు. నేటి తరం యువత విద్యార్థులు చదివే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. చేడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శారద హైస్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ఆర్ డీజీ ప్రిన్సిపల్ విజయ శ్రీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు, మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా, డీఈఓగా, ఆర్జేడీగా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా వ్యవహరించి చక్కటి ప్రదర్శన చేశారు. డీఈఓగా మాడుగుల అభిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మాలోతు యాకూబ్, ఆర్జేడీగా టి.ఆశ్రిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చరణ్ తేజ్, రాజేశ్వర్, ధనుషా, హిమాంషు, ఎల్. వెంకన్న, మూడు అఖిల్, బానోతు ఉదయశ్రీ, బి.దివ్య, బి.బాబు, మణికంఠ మొదలగు 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వారి వారి విధులను సక్రమంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు పాఠశాల పరిపాలన విధానాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారని ఇది వారి జీవితంలో మరుపురాని రోజుగా నిలిచిపోతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్ బాబు తెలిపారు. పాఠశాల పరిపాలన, బోధనలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే శ్రీధర్, న్యాయ నిర్ణేతలుగా ఏ మనోహర్, టి.శాన్తికిరణ్, వి.పరశురాములు, రాధాకృష్ణ కుమారి, డి.రవికుమార్, ఆ.వెంకన్న, రేఖ, రమేష్ బాబు రాజ్యలక్ష్మి వ్యవహరించారు.

### ఖిలా వరంగల్ లో..

**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆటోనగర్ ఖిలా వరంగల్ మండలంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి ఒకటి నుంచి నాలుగు తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా ఫరీదా, అలేఖ్య, అఖిల, నిర్షిత, ఆకాంక్ష, ఆశ్రిత, చందు, అభిషేక్, పవన్, ప్రధానోపాధ్యాయులుగా కార్తీక్, పీఈటీగా బిట్టు, ఉపాధ్యాయుల పాత్రను పోషించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఎం.అశోక్ కుమార్, బి.విజేందర్, పూజారి మనోజ్ కుమార్ గౌడ్ పర్యవేక్షించారు.



# సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, సూర్యాపేట :** ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఉపాధ్యాయ, అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం సూర్యాపేటకు వచ్చిన బీసీ సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలను తీర్చే బాధ్యత నాదన్నారు. గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయని వారికి నెల నెల జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, వారికి నెల నెలా జీతాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీ సంఘాలు బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తూము వెంకన్న, బయ్య మల్లికార్జున్, మన్నెం యాదగిరి, మాచనపల్లి లింగయ్య. వజ్జె వీరయ్య, బడుగుల శ్రీనివాసయాదవ్. మన్నెం మురళి, లింగస్వామి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

## ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్




**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం 10వ తరగతి చదువుతున్న ఒక్కొక్క పిల్లవాడి కోసం స్నాక్స్ అందించడానికి రూ.15 చొప్పున రోజుకు రూ.38 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులకు ఉదయం ప్రత్యేక తరగతులప్పుడు రాగిజావ, ఒక అరటిపండు, అలాగే సాయంత్రం ప్రత్యేకత తరగతిలో శనగలు, పల్లీలు, అరటి పండ్లు, గుడ్లు ఇలా రోజుకో రకమైన స్నాక్స్ విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు మానసికంగా శారీరకంగా కూడా మంచిగా ఉంటూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. దీంతో ప్రత్యేక తరగతులప్పుడు విద్యార్థుల హాజరు శాతం కూడా చాలా ఎక్కువగా నమోదవుతుందని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్టెవాడ వరంగల్ లో హెచ్ఎం వై శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులకు లైవ్ స్కిల్ అండ్ డెవలప్ మెంట్ ఆఫ్ రిఫార్మ్ క్లాసెస్ స్టూడెంట్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుంచి ఎం.నీరజ డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ ఆఫీసర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ నుంచి పి.ఉపేందర్ రెడ్డి, సామాన్యకర్తగా సీనియర్ సిటిజన్ సభ్యుడు డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్, మరి సాయి రెడ్డి పాల్గొని ఆరోగ్యం, పర్యావరణ, పరిరక్షణ, విద్య, రోడ్డు, శుభ్రత, వ్యక్తిగత శుభ్రత అంశాలపై వివరించారు. విద్యార్థులు చైతన్యంతో జీవించి గెలవాలని తెలిపారు. ప్రశ్నించే సత్తా ఉన్నప్పుడే మనలో నైపుణ్యం బయటకు వస్తుందని అన్నారు. హెచ్ సీడబ్ల్యూఏ నుంచి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎప్పుడూ పాజిటివ్ పాజిటివ్ థింకింగ్ తో పిల్లలు ముందుక సాగాలని, పాజిటివ్ థింకింగ్ తో విద్యా, వ్యక్తిత్వత్వం పరంగా నైపుణ్యాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. నీరజ మాట్లాడుతూ గొప్ప మహానుభావులైన అబ్దుల్ కలాం, సర్వేపల్లి రాధాకృష్ణ, చార్లీ చాప్లిన్ లను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు.

# దేశభాషలందు తెలుగు లెస్స



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ దాట్ల పాఠశాలలో క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ అధ్యక్షతన విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. చింతల సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు తెలుగు కాపీ రైటింగ్ బుక్స్, పలకలను అందజేశారు. తెలుగు పదాలను విద్యార్థులకు నేర్పించడం జరిగింది. సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనాన్ని వివరిస్తూ, మాతృభాషలో బోధన జరిగినట్లయితే విద్యార్థులు పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని, మాతృభాష ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మాతృభాషలోనే మాట్లాడాలని , మాతృభాష తల్లి లాంటిదని, దేశభాషలందు తెలుగు లెస్స అనే నా నుండిని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి.సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్ , రామయ్య, ఉపాధ్యాయులు షేక్ పాషా, అనిత, రవీందర్ కవిత, అపర్ణ, అంగన్వాడీ టీచర్ కమలమ్మ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం



**వరంగల్ వాయిస్, తొర్రూరు** : తొర్రూరు ప్రాంత సమస్యల పరిష్కారానికి పాలకులు నిర్లక్ష్యంపై దశల వారి పోరాటాలను ఉధృతం చేస్తామని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం తొర్రూరులో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. తొర్రూరు ప్రాంత సమస్యలపై వామపక్ష పార్టీల నాయకులు ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. సీపీఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ ఎంఎల్ మాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, సీపీఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు మాట్లాడారు. తొర్రూరులో మంజూరైన 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఆస్పత్రి నిర్మాణాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణ కేంద్రంలో నిర్మించాలని, తొర్రూరు పట్టణంలో ప్రైవేటు భూమిని కొనడానికి నిధుల కొరత ఉంటే వామపక్ష పార్టీలు జోల పట్టుకుని నిధులు వసూలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. దీనిలో ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనవచ్చని ఆహ్వానించారు. తొర్రూరు ప్రధాన రహదారిపై డ్రైనేజీని నిర్మాణాన్ని పూర్తి చేస్తూ కరెంటు పోల్స్ తొలగించాలని రోడ్డు నుంచి డ్రైనేజీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులు జరగకపోవటంతో



వాటి నిర్మాణానికి వచ్చిన నిధులు మురిగిపోతున్న, ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి ఇల్లు లేని వారికి నివాసాన్ని కల్పించాలన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూరులో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా ఎస్టీఓ, ఫైర్ స్టేషన్, ఇరిగేషన్ ఆఫీస్ తో పాటు మినీ స్టేడియం, బాలికల హైస్కూల్, పాలిటెక్నిక్ కాలేజ్ లు తదితర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాన్ని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు రైతులకు అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలన్నారు. ఆర్డీవోకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో తమ డిమాండ్లను జిల్లా కలెక్టర్ కు పంపిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఓమ భిక్షపతి, సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకుబ్, సీపీఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కిరణ్ , వీరన్న, జమ్మల శ్రీను, సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, వెంకట్ రెడ్డి, యాకన్న, తిమ్మిడి రవి, ధరావత్ యాకన్న, తాళ్ల వెంకటేశ్వర్లు, జితేందర్ రెడ్డి, వెంకన్న, మహేందర్, మురళి, సంతోష్, నందీశ్వర్, సాయిలు, యాకయ్య, లక్ష్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక దృఢత్వానికై "స్ఫూర్తి" కార్యక్రమం

## ● వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ నగర పరిధి ఎన్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులను మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. వచ్చే 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ స్థాయిలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వినియోగించి నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను, సాంకేతికతను (టెక్నాలజీ) అవసరం మేరకే వినియోగించుకోవాలని, అధికంగా వినియోగిస్తే బానిసగా మారి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు సాయంత్రం వేళలో అందించే స్నాక్స్ ను రుచిచూసిన కలెక్టర్ బాగుందని అభినందించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన కలెక్టర్ ఏసీపీతో చరవాణిలో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, రైటింగ్ ప్యాడ్స్ ను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ కౌసల్య, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఏంఆర్ఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బస్సు తిరుపతి జిల్లా కలెక్టర్ ను కోరారు. శనివారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్టడీ టూర్ లో భాగంగా నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కంఠాత్మకూర్ గ్రామం లో ఉన్న ఉన్నత పాఠశాలలో మూడు అంగన్వాడీ కేంద్రాలు అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. నాలుగవ అంగన్వాడీ కేంద్రంలో ఒకటి, మూడవ సెంటర్ కలిసి మూడు సెంటర్లు ఒకే గదిలో నిర్వహిస్తున్నారని, ఉన్న ఒక గది శిధిలావస్థకు గురైై భవనం పెచ్చులు ఉడుతూ, బండలు పగిలి వాటి కింద బల్లులు, తేళ్లు ఉండి వాటితో భయం భయంగా అంగన్వాడీ టీచర్లు బుస్స వనమాల, శశిరేఖ, రమాదేవి, టీచర్లు పిల్లలు రక్షణ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన వసతి లేక స్కూల్ కు వచ్చే పిల్లలు కూడా డ్రాపవుట్ అవుతున్నారని, జిల్లా కలెక్టర్ పలుమార్లు సందర్శించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా స్పందించి ఒకటవ సెంటర్ అంగన్వాడీ కేంద్రాన్ని పీఎస్ పాఠశాలకి అటాచ్ చేయాలని, మూడవ అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. నాలుగవ అంగన్వాడీ సెంటర్ గదికి త్వరగా మరమ్మత్తులు చేపట్టాలని, కలెక్టర్ ప్రావీణ్య చొరవ తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ నడికూడ మండల కమిటీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, తిరుపతి, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పరిశోధనలకు పేటెంట్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయం జంతు శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిన ఇద్దరు పీహెచ్‌డీ విద్యార్థుల పరిశోధనలకు పేటెంట్ లభించింది. భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయం నుంచి ఈ మేరకు సమాచారం అందిందని ప్రొ. ఇస్తారి తెలిపారు. డా.లునావత్ వెంకన్న ప్రొ.ఇస్తారి వద్ద పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (పీడీఎఫ్) పూర్తి చేశారు. ఔషధ మొక్కల నుంచి ఉత్పత్తి చేసిన రసాయనాల జీవవైద్యక ప్రభావంపై ఆయన చేసిన పరిశోధనకు పేటెంట్ లభించింది. 2023 ఏప్రిల్‌లో ఈ పరిశోధనకు సంబంధించిన వివరాలను భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి పంపగా, ఈ నెల 20న పేటెంట్ మంజూరైనట్లు ఇస్తారి వెల్లడించారు.

**మరో పరిశోధనకు పేటెంట్..**

ఇక ప్రొ. ఇస్తారి పర్యవేక్షణలో పీహెచ్‌డీ చేస్తున్న బూర్గుల కవిత పరిశోధనకు కూడా ఈ నెల 21న పేటెంట్ మంజూరైనట్లు తెలిపారు. శ్వేతార్క (కెలొట్రోపిస్ ప్రోసీరా) మొక్క వేళ్ల నుంచి స్వీకరించిన రసాయనాన్ని మార్పులు చేసేందుకు సంబంధించి ఈ పేటెంట్ లభించింది. ఈ పరిశోధనకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను 2024లో భారత ప్రభుత్వ పేటెంట్ కార్యాలయానికి పంపినట్లు ప్రొ. ఇస్తారి తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. ప్రతాప్ రెడ్డి, ప్రొ. ఇస్తారి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిన డా.లునావత్ వెంకన్న, శ్రీమతి బూర్గుల కవితలకు పేటెంట్ ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.రామచంద్రం, యూజీసీ కోఆర్డినేటర్ ప్రొ.మల్లికార్జున్ రెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

# ఆదర్శ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రంలో వెల్ది గ్రామంలో ఉన్న ఆదర్శ పాఠశాలలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాపురం మహేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వెల్ది ఆదర్శ పాఠశాలలో ఉన్న వాటర్ ప్యూరిఫై చెడిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారని మండిపడ్డారు. ఎండలు మండిపడుతున్న విద్యార్థులకు తాగునీరు లేక అల్లాడుతున్నార్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా స్థానికంగా ఉన్న బాలికల హాస్టల్ లో అనేకమైన సమస్యలతో విద్యార్థులు సతమతం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినడానికి డైనింగ్ హాల్ లేక పిల్లలు ఎండలో కూర్చొని తినవలసి వస్తుందన్నారు. పాలకవర్గం చొరవ తీసుకొని తక్షణమే డైనింగ్ హాల్ మంజూరు చేయాలని కోరారు. పై సమస్యలన్నీ పరిష్కరించకుంటే స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాసకర్ల మనీత్ రాజ్, అఖిల, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గ్రూప్‌కు అవార్డు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో త్రివిధ దళాల్లో చేరాలనుకునే నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, స్టడీ మెటీరియల్ ను సమకూర్చి, ప్రతిరోజూ 8000 మందికి ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందించే సైనిక గ్రూప్ ఎంతో మంది యువతకు ఆశాకిరణంగా నిలుస్తోంది. ఇప్పటివరకు 100 మందికి పైగా భారత సైన్యంలో చేరేందుకు దోహదం చేసిన ఈ గ్రూప్, సామాజిక సేవలోనూ తనదైన ముద్ర వేసింది. అన్నదానం, రక్తదానం, ఆపదలో ఉన్నవారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సైనిక గ్రూప్ సేవలను గుర్తించి, హైదరాబాద్‌లోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో జరిగిన నేషనల్ అవార్డు ఫంక్షన్ లో వారికి 2025 బెస్ట్ సోషల్ సర్వీస్ నేషనల్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సైనిక గ్రూప్ టీమ్ మెంబర్స్‌ను గజమాలతో సత్కరించారు. ఈ అవార్డును ఇంటర్నేషనల్ మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి, బీసీ కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మల్లాద్రి, గాయకుడు అర్జున్, సినీ నటుడు నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా సైనిక గ్రూప్ వ్యవస్థాపకులు లోకేష్, ప్రసాద్, శివకుమార్, లాటి సాయిలను ప్రశంసిస్తూ, వారు అందిస్తున్న సేవలు నిజంగా ఆదర్శప్రాయమని పలువురు ప్రముఖులు అభినందించారు.

## ఏఐజీ సంకల్ప్ యాత్రలో మజ్జిగ వితరణ



**వరంగల్ వాయిస్,హనుమకొండ :** నగరంలోని పబ్లిక్ గార్డెన్ పెట్రోల్ బంక్ వద్ద టాటా ఏఐజీ లైఫ్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో టాటా ఏఐజీ సంకల్ప్ యాత్రలో భాగంగా శనివారం మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడీఓ ఎ.వినోద్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ లక్ష్మణ్, ఏడీఓటీ ప్రవీణ్ కుమార్, సహ ఉద్యోగులు, లీడర్స్, అడ్వైజర్స్ వారి ఆధ్వర్యంలో ఈ మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. డీడీఓ ఏ.వినోద్ మాట్లాడుతూ కోటి మందికి బీమా ఇవ్వడం లక్ష్యంగా ప్రతినెలా ఏదో ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల యోగక్షేమాల దృష్ట్యా నేడు మజ్జిగ. ఇతర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

## రామాయణ నాటక ప్రదర్శన



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా గ్రామస్తులు రామాయణ నాటక ప్రదర్శన నిర్వహించారు. పురాణ కథలు, నాటక ప్రదర్శనలు నశిస్తున్న ఈ కాలంలో, గ్రామీణ వాతావరణంలో రామాయణంలోని ప్రధాన ఘట్టాలకు అనుగుణంగా వేషధారణ చేసి ప్రదర్శన అందించారు. నాటక ప్రదర్శన ఐదు రోజుల పాటు కొనసాగగా, శనివారం రామ-లక్ష్మణులు లంకపై దాడి చేసి రావణాసురుని సంహరించారు. అనంతరం, సీతను తిరిగి తీసుకువెళ్లి రాముడు ఆమెకు అగ్ని పరీక్ష నిర్వహించిన ఘట్టాన్ని ప్రదర్శించారు. చివరిగా, రాముడి పట్టాభిషేక ఘట్టంతో నాటక ప్రదర్శన ముగిసింది. ఈ విశేష ప్రదర్శనను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మద్దులపల్లికి తరలి వచ్చారు. భక్తిశ్రద్ధలతో రామాయణంలోని పాత్రలను ప్రతిష్ఠించి, పవిత్ర వేషధారణతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి 58 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, సతీష్, శ్రీకాంత్, రమేష్, పోషాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, గార్డియన్ హాస్పిటల్ ( ములుగు రోడ్డు) చైర్మన్ డాక్టర్. పగడాల కాళిప్రసాద్ రావు పుట్టినరోజు సందర్భంగా ఆత్మకూరు మండల బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి చిత్రపటం అందించి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. రాబోయే ఎన్నికలలో శాసన సభ్యుడిగా ఎన్నికై నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## ఎంపీ డీకే అరుణను కలిసిన నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సతీ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. మూడున్నర దశాబ్దాల క్రితం ఆమె రెండవ సోదరుడు స్వర్గీయ వెంకటేష్ తో కలసి ఓరియంట్ లాంగ్మెన్ అనే పుస్తక ప్రచురణ సంస్థలో కలిసి పనిచేసిన మధురస్మృతులను వారి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా శ్రీనివాస్ గుర్తు చేశారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను పాఠశాల చిన్నారులకు తెలియజేసే క్రమంలో తాను "రికార్డ్ మిల్లెట్ హబ్"బాధ్యులతో కలసి నిర్వహిస్తున్న "చిరుధాన్యాలతో చిన్నారులకు చిరుతిళ్లు" కార్యక్రమ వివరాలను తెలుసుకొని మిల్లెట్స్ వ్యాప్తికై శ్రీనివాస్ చేస్తున్న కృషిని అభినందించారు.

## 26న శివరాత్రి మహోత్సవం


**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం శివరాత్రి మహోత్సవం ఈనెల 26 బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. మహాశివరాత్రి రోజున ఉదయం 5 గంటల నుంచి అభిషేకాలు, సాయంత్రం 7గంటలకు కళ్యాణం జరుగుతుందన్నారు. కళ్యాణంలో కూర్చునే భక్తులు ముందుగా సంప్రదించి శివ కళ్యాణంలో పాల్గొని శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి కృపకుపాత్రులు కావాలని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ సాయిబాబా దేవస్థానాల కమిటీ కోరింది. కళ్యాణం టికెట్ రూ.501, కళ్యాణంలో కుర్చునే వారు సంప్రదించిన నెంబర్లు ఆలయ పూజారి 98493 04521, కమిటీ నెంబర్..9440224119, 9014778889, 8501015353లలో సంప్రదించగలరు కోరారు.

# ఘనంగా పగడాల జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, దామెర :** దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళిప్రసాద్ రావు జన్మదిన వేడుకలను బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందర్, మాదారపు రతన్ కుమార్, పవుడాల మధుకర్, వేల్పుల సుధాకర్, పిట్టల రమేష్, సూర చందర్, కొట్టే రమేష్, నాగుల సదయ్య, సండేసారీ సంతోష్ బాబు, ముత్యాల రాజశేఖర్ గౌడ్, ఈదునూరి రాకేష్, గడ్డం వేణు, కార్తీక్, కన్నే కొమురయ్య, కాసెట్టి ప్రశాంత్, శక్తి కేంద్ర ఇంచార్జిలు ఎక్కలదేవి రమేష్, గండు పరశురాం, బూత్ అధ్యక్షులు వేల్పుల ప్రశాంత్, ఆలేటి సాయి, రమేష్, గూడూరు శ్రీను, కనుకుంట్ల క్రాంతి, కొత్తపల్లి శివ, సాంబారి చరణ్, దుబాసి నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంకుమేశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా టెంపుల్ చైర్మన్ కొలువురి రాజేశ్వరరావు, పరకాల సీఐ క్రాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, వినయ్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సీఐ మాట్లాడుతూ పరకాల పట్టణంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాట్లను చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణం మొత్తం మరమ్మతులు, పోలీస్ బందోబస్తు ఏ విధంగా ఏర్పాటు చేయాలని ముందస్తుగా దేవాలయంలో పర్యవేక్షణ చేయడం జరిగింది.

# 33వ సారి రక్తదానం చేసిన గౌతమ్

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** "అంతా రక్తంలోనే ఉంది రక్తదానం చేసి ప్రాణాదాతలు కండి "అన్న నినాదాన్ని అక్షరశక్తి హనుమకొండ జిల్లా క్రైమ్ రిపోర్టర్ గుంపెల్లి గౌతమ్ ముందుకు తీసుకెళుతున్నాడు . ఆపదలో నిండు జీవితాన్ని కాపాడడంలో ఆయన ముందు వరసలో నిలుస్తున్నాడు. తన 29 ఏళ్ల వయస్సులో ఇప్పటికే 33 సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ కెడేట్ గా సామాజిక స్పృహను పెంచుకున్న గౌతమ్ ఆపదలో రక్తం కావాలని ఎవరు పిలిచినా అందుబాటులో ఉంటే వెళ్లడం లేదంటే మరొకరిని అప్రమత్తం చేసి రక్తదానం చేయించడం తన బాధ్యతగా తీసుకున్నాడు. శనివారం ఎంజీఎంలో తన ఫ్రెండ్ వాళ్ల అమ్మకు ఆపరేషన్ కోసం బ్లడ్ అవసరం ఉంటే వెళ్లి రక్తదానం చేసి 33 సార్లు రక్తదానం చేసిన దాతగా నిలిచాడు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిశీలన




**వరంగల్ వాయిస్,మల్హర్ :** ఈనెల 27న నిర్వహించే పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని కొయ్యూరు ఎమ్మార్సీ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని శనివారం కొయ్యూరు ఎస్సై నరేష్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి

➲ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్

**వరంగల్ వాయిస్, శాయంపేట :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలోని ఎస్ వీకే ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస, బీజేపీ కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని మండిపడ్డారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు.





పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదన్నారు. బాసని చంద్రప్రకాష్, వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, చల్ల చక్రపాణి, చిందం రవి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, అబ్బు ప్రకాష్ రెడ్డి, కందగట్ల రవి, వైనాల కుమారస్వామి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** మహబూబాబాద్ జిల్లాలోని జంగిలిగొండ గ్రామ పరిధి రోటిబండ తండాకు చెందిన ఆంగోత్ శంకర్ గత 6 నెలల క్రితం రూ.30 వేల ప్రీమియంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. దురదృష్టవశాత్తు అతను గుండెపోటుతో మరణించగాపాలసీ నామినీగా అతని కూతురు అజ్మీర కావ్య ఉండటంతో అమెకు రూ.5లక్షల 64 వేల 258ల చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం అట్లా సురేష్, టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రూనాయక్ చేతు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ బండి వినయ్, భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ సంతోష్, మహబూబాబాద్ మేనేజర్ శరత్, డివిజన్ మేనేజర్ చిరంజీవి, డోర్నకల్ బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, డీఓలు చాగంటి రాములు, నల్లాబోలు సునీత, జ్యోతుల మంజుల, పబ్బతి సుధాకర్, ఇందిరా, నాగరాజు, పని, యూనిట్ మేనేజర్లు సాయికుమార్, శివలాల్, రమేష్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా సరోత్తం రెడ్డిని గెలిపించాలి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోతం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ అత్యంత గౌరవమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న టీచర్ సమస్యలను పరిష్కరించడానికి, వారి బాగోగులు చూసుకోవడానికి, ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాల అనుభవం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే నాయకుడు, విద్య ద్వారానే దేశ ప్రగతి, ఉపాధ్యాయుల ద్వారానే దేశం అభివృద్ధిలోకి వస్తుందని బలంగా నమ్మే నాయకుడు పులి సర్వోత్తమ్ రెడ్డిని నల్గొండ-వరంగల్-ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ గా గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని పేరుపేరునా పలకరిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల బలరాం, ధర్మసాగర్ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గాజుల సంపత్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమార్, మండల అధికార ప్రతినిధి శ్రీరాముల విజయకుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


# గోల్డెన్ కిడ్స్ హైస్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్

▪ 130 రకాల వంటకాలతో ప్రదర్శన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రుచికరమైన నోరూరించే 130 రకాల వంటకాలతో కొత్తవాడలోని గోల్డెన్ కిడ్స్ హైస్కూల్ లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుజాత ప్రిన్సిపాల్ మాధవి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో పాఠశాల ప్రాంగణమంతా చిన్నారులు చేసిన వంటకాలతో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు తమ తమ ఇండ్లలో తయారుచేసిన తినుబండారాలు స్టాల్స్ లాగా పెట్టి వచ్చిన అతిథులకు, తల్లిదండ్రులకు వంటకాలు గురించి చెబుతూ వాటి ప్రాధాన్యతను వివరించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వడుప్సా స్టేట్ అడ్వైజర్ భూపాల్ రావు, ప్రెసిడెంట్ కనకయ్య, సెక్రెటరీ విలియం, ట్రెజరర్ సుధీర్, అశోక్, నసీరుద్దీన్, తదితరులు పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన రావడంతో పాటు



ప్లాస్టిక్ ప్యాకెట్లలో రుచికరం కోసం వాడే మసాలాలతో చేసే ఆహారంతో ఆరోగ్యానికి హానికరం కలిగిస్తాయన్నారు. దానికి భిన్నంగా ఇంట్లో చేసే వంటకాలతో సుమారు 105 స్టాల్స్ విద్యార్థులతో పెట్టించడం ఆనందంగా ఉందని, రాబోవు రోజులలో స్కూలు యాజమాన్యం మరిన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సిబ్బంది అజంతా, స్వప్న, రాణి, అస్మా, జ్యోతి, వనిత, యాస్మిన్, శిరీష, రజిత, పావని, శివ, సుగుణాకర్, విద్యాసాగర్, రమేష్ కుమార్ పాల్గొన్నారు.






# 'చావా'కు మోడీ ప్రశంసలు

సంతోషాన్ని వెల్లడిరచిన నటుడు విక్కీ కౌశల్

విక్కీకౌశల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఛావా' పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించడంపై నటుడు విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తంచేశారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. సంతోషంతో మాటలు రావడం లేదని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఒక చారిత్రక గౌరవం. గౌరవనీయులైన ప్రధాని నరేంద్రమోదీ ఛావాను ప్రశంసించడం, ఛత్రపతి శంభాజీ మహరాజ్ త్యాగాన్ని కీర్తించడం గర్వించదగిన గొప్ప క్షణం అని పేర్కొన్నారు. 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఛావా' చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారు. హిందీ సినిమాతో పాటు మరాఠీ చిత్రాల స్థాయిని పెంచడంలో మహారాష్ట్ర, ముంబయి కీలకపాత్ర పోషించింది. కొత్త సినిమా 'ఛావా' ప్రస్తుతం అంతటా ఆదరణ సొంతం చేసుకుంది. శివాజీ సావంత్ మరాఠీ నవల వల్లే ఈ శంభాజీ మహరాజ్ వీరత్వాన్ని చిత్ర రూపంలో పరిచయం చేయడం సాధ్యమైందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితాధారంగా రూపొందిన చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య యేసుబాయి పాత్రలో రష్మిక నటించారు. శంభాజీ కథలో కీలకమైన ఔరంగజేబు పాత్రను అక్షయ్ ఖన్నా పోషించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చి విశేష ఆదరణను సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ యాక్టింగ్‌కు సినీ ప్రముఖులు సైతం ఫిదా అవుతున్నారు. విక్కీ అద్భుతంగా నటించారంటూ ప్రశంసిస్తున్నారు. విడుదలైన తొలి వారంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ.300 కోట్లకు పైగా వసూలుచేసినట్లు విశ్లేషకుల అంచనా.

# ఓదెల-2లో నాగసాధుగా తమన్నా


మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2 ఓదెల రైల్వే స్టేషన్ సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా రాబోతుంది. సూపర్‌నాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. మధు క్రియేషన్స్ మరియు సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్‌లపై డి. మధు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో తమన్నా ఒక నాగ సాధువు పాత్రలో కనిపించనుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్ చూస్తుంటే.. ఓదెల గ్రామాన్ని దుష్ట శక్తుల నుంచి నాగ సాధువు అయిన తమన్నా ఎలా రక్షిస్తుంది అనే కథాంశంతో ఈ సినిమా రాబోతుంది. ఇక టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే శివ భక్తి గీతం గుస్ బంప్స్ తెప్పించేలా ఉండగా.. తమన్నా యొక్క నాగ సాధువు లుక్, ఆమె తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి.



# హిచ్‌కాక్ రెండో ఎడిసన్

## ప్రారంభించిన చిరు

ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ, ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలై, పుస్తకాలన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... 'హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.






# ఓటీటీకి ముందే టీవిల్లో సక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాఓటిటికి ముందే టీవీలో ప్రేక్షకులను అలరించనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఓటీటీ లవర్స్‌కి షాక్ ఇస్తూ.. ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సినిమాను ఓటీటీ కంటే ముందుగా టీవీలో టెలికాస్ట్ చేయబోతున్నట్లు ప్రకటించింది. మార్చి 1 సాయంత్రం 6 గంటలకు జీతెలుగులో ఈ సినిమా ప్రీమియర్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడిరచింది. మరోవైపు ఈ చిత్రం ఓటీటీ తేదీ మరింత ఆలస్యం కాబోతున్నట్లు తెలుస్తుంది.



# ప్రశ్నించే గొంతుకనే గెలిపించండి

- ఎంపీ డీకే అరుణ
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విస్తృత ప్రచారం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకనే గెలిపించాలని బీజేపీ జాతీయ మహిళా అధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కోరారు. నల్గొండ–వరంగల్–ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల, జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని ఉపాధ్యాయులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీజేపీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం 42 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో కీలక పాత్రపోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేడు ఈ దుస్తితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కష్టాలు, కన్నీళ్లు, బాధలే మిగిలాయన్నారు. స్వరాష్ట్రంలో ఇంకా జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యుటీ బిల్స్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతగాని కాంగ్రెస్ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ, డీఏ, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ సమస్యలు ఇంకా తీరలేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు అందాల్సిన బెనిఫిట్లకు కూడా దిక్కులేదన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నారు. జీవో 317, పీఆర్సీ, డీఏలతో సహా బకాయిల విడుదల కోసం ప్రభుత్వం మీద పోరాటం చేసింది ఒక్క భారతీయ జనతా పార్టీ మాత్రమే అని గుర్తు చేశారు. కష్టాల్లో తోడుగా నిలిచిన బీజేపీ తరపున బరిలో నిలిచిన పులి సరోత్తం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, కుసుమ సతీష్, నర్సంపేట కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కాలేజ్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మ, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా కన్వీనర్ బైరి మురళీకృష్ణ, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి మరియు కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### హనుమకొండ పార్టీ కార్యాలయంలో..

వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకి చేరుకున్న ఎంపీ డీకే అరుణకు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు రావు పద్మా రెడ్డి, నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. శాలువ కప్పి పూలభోకే అందజేశారు. అనంతరం బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డు లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ డీకే అరుణ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ సర్కార్ పనితీరుపై సెటైర్లు వేశారు. రేవంత్ పాలనకు.. మోడీ పాలనకు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం తథ్యం అన్నారు. ముఖ్యంగా వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి సరోతం రెడ్డి గెలుపు ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, కొండేటి శ్రీధర్ కార్పొరేటర్ చాడ స్వాతి పాల్గొన్నారు.



## బాధ్యతలు.. బంధాలు.. జీవనం

బంధాలు బాధ్యతలను గుర్తు చేస్తాయి
బాధలు జీవిత గమ్యాన్ని సూచిస్తాయి
ప్రతి ఆపద అనుభవమే..
సంకెళ్లు తెంచుకొని ముందుకు సాగక తప్పదు
భరోసా లేని తనువుపై ఎంత ప్రేమో..
కన్నీళ్లు కార్చకపోతే వాటికి విలువెక్కడిది
సమస్యలపై పోరాడకపోతే మనుగడేది
విలపిస్తున్న విలువలు..
మానవ సంబంధాలు ఆర్థిక బంధాలకే దాసోహం
నిజాయితీ అనే పదం ఈ జాతికి రుచించదు
బాల్యంలో లేని ఈర్ష్య ద్వేషాలు బతుకుదెరువులో ఎందుకో అర్థం కావడం లేదు.

**- కసరబోయిన మాణిక్, రైటర్**

## ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని బాసని చంద్రప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని అన్ని హై స్కూల్స్ లో విద్యార్థినీ, విద్యార్థులకు మా తల్లిదండ్రులైన కీర్తి శేషులు బాసని కైలాసం–కనుక లక్ష్మీల జ్ఞాపకార్థం మా సోదరుడు బాసని జయప్రకాష్( బెంగళూరు) డొనేట్ చేసినటువంటి ఈ బుక్స్, ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇట్టి వాటిని పిల్లలు సద్వినియోగం చేసుకొని పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలన్నారు. మండలంలో మొదటి ర్యాంకు సాధించిన వారికి రూ.5 వేల నగదును బహుకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డిని గెలిపించండి

- ప్రచారం నిర్వహిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్




**వరంగల్ వాయిస్, ధర్మపురి :** ఉమ్మడి మెదక్–నిజామాబాద్–అదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, ధర్మపురి ఇంచార్జి బండి సుధాకర్ గౌడ్ కోరారు. ఈ మేరకు పట్టభద్రులను కలుస్తూ నరేందర్ రెడ్డి విజయానికి బాటలు వేస్తున్నారు.

## పెద్దల సభకు విద్యావంతుడు నరేందర్ రెడ్డి

### మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలో కొండా సురేఖ ప్రచారం

**వరంగల్ వాయిస్, మెదక్ :** మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి విద్యావంతుడైన కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పంపించాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కొండా సురేఖ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి జిల్లాలో సుడిగాలి ప్రచారం చేశారు. మంత్రి సురేఖ ప్రచారంతో ఈ మూడు జిల్లాల్లో కాంగ్రెసు అభ్యర్థికి అనూహ్య స్పందన లభించింది. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను ఛాలెంజ్ గా తీసుకోవాలని సూచించారు. విద్యవేత్తలు రాజకీయలలోకి రావడం మంచి పరిణామం అని వ్యాఖ్యానించారు.



## మచ్చర్లయ్య జాతరకు విద్యుత్ సౌకర్యం

**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేటలోని అతి పురాతనమైన శ్రీమత్స్యగిరి స్వామి జాతర కోసం శ్రీ మచ్చర్లయ్య గుట్ట వద్ద విద్యుత్ సౌకర్యం ఏర్పాటుపై దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సామల భిక్షపతి, మండల విద్యుత్ శాఖ ఏఈ చందులాల్ శనివారం పరిశీలన చేశారు. ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే మత్స్యగిరి స్వామి జాతరకు విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏఈ జాతర జరిగే ప్రాంగణాన్ని పరిశీలించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ఐదు విద్యుత్ స్తంభాలు, మినీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు తయారు చేశారు. దీంతో జాతర సమయంలో విద్యుత్ సమస్య తీరుతుందని భక్తులకు, జాతర ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బంది ఉండదని చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com